

6

## సెల్ఫీ వెనుక అసలు కథ ఏమిటి?


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 3 సంచిక -75 గురువారం20 ఆగస్టు 2026 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -6 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# ప్రతి రైతుకు సకాలంలో రుణాలు అందాలి

● బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లగలగాలి ● వారి ఆదాయం పెంచడంలో భాగస్వామ్యం కావాలి ● బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి సూచన




**హైదరాబాద్,ఆగస్టు 19.(జర్నలిస్ట్ వార్త):** అర్హత ఉన్న ప్రతి రైతుకూ సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్యాంకర్లకు సూచించారు. రుణాలు ఇవ్వడమే కాకుండా రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. స్టేట్ లెవల్ బ్యాంకర్స్ సమావేశంలో ఈ మేరకు కీలక సూచనలు చేశారు. వ్యవసాయ రంగానికి 2026 జూన్ వరకూ రూ.52,337 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. డెయిరీ, మత్స్య, ఉద్యాన, పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు మరింతగా రుణాలు పెంచాలని ఆదేశించారు. రుణం చెల్లించలేని రైతుల ఆదాయం ఎందుకు తగ్గిందో విశ్లేషించి, సమస్యలకు పరిష్కారాలు చూపాలని బ్యాంకర్లకు సూచించారు. ఓ‌‌ఎఫ్ఓ‌ఇలకు రుణం మంజూరు చేయడమే కాకుండా సకాలంలో నిధులు అందించడం ముఖ్యమని అన్నారు. కింద రూ.4,463 కోట్ల విలువైన మిగతా2లో...



# ఉచిత పథకాల పేరుతో ప్రజాధనం వృధా

**భూసేకరణలో బాధితులను పట్టించుకోరా..?**

**కళ్యాణలక్ష్మి విచారణపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు**

**హైదరాబాద్,ఆగస్టు 19.(జర్నలిస్ట్ వార్త):** ఉచిత పథకాలు, ప్రజాధనం వినియోగంపై తెలంగాణ హైకోర్టులో బుధవారం కీలక చర్చ జరిగింది. చర్చ సందర్భంగా తెలం గాణ ప్రభుత్వం తీసుకొచ్చిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టబద్ధత లేని పథకాలకు ప్రజాధనం వృథా చేస్తే ఎలా అని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వ రంగ సంస్థలను మిగతా2లో...



## లోక్‌సభ సీట్లు యధాతథంగా

# కొనసాగించాలి

**అందులోనే మహిళా రిజర్వేషన్ల అమలు**

**కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ డిమాండ్**

**న్యూఢిల్లీ,ఆగస్టు 19.(జర్నలిస్ట్ వార్త):** లోక్‌సభ స్థానాల పునర్విభజనను కాంగ్రెస్ పార్టీ మరోసారి వ్యతిరేకించింది. ప్రస్తుతమున్న 543 స్థానాలనే కొనసాగించాలని, వీటిలోనే మహిళా రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొంది. పార్లమెంటు సమావేశాల్లో పేపర్ లీక్ అంశంపై కేంద్ర ప్రభుత్వం వెనకడుగు వేసిందని, ఈ విషయంలో ప్రతిపక్షాలు విజయం సాధించినట్లు భావిస్తున్నామని తెలిపింది. నీట్ వ్యవహారంతోపాటు రామమందిర మిగతా2లో...

# సంస్థాగత బలోపేతం, సమిష్టి నాయకత్వం




**- ప్రజలతో మమేకమే లక్ష్యంగా పీఏసీ సమావేశం**

**నిజామాబాద్, ఆగస్టు 19.(జర్నలిస్ట్ వార్త):** జిల్లా కేంద్రంలోని దుబ్బలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కాంగ్రెస్ పీఏసీ సమావేశం జరిగింది. సమావేశానికి మంత్రి సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

మిగతా2లో...

# కోవిడ్ విస్తరణ అమెరికా పాపమే!

● కోవిడ్ రికార్డుల దాపరికం నిజమేనని ఒప్పుకోలు ● నవంబర్ 12న శిక్ష ఖరారు చేయనున్న కోర్టు ● ప్రపంచవ్యాప్త తప్పిదాన్ని చైనాపైకి నెట్టే ప్రయత్నంవెల్లడవుతున్న వాస్తవాలు..అమెరికా ఫెడరల్ కోర్టులో నేరాన్ని అంగీకరించిన ఫాచీ సలహాదారు డేవిడ్ మోరెన్స్



**గ్రీన్‌బెల్ట్ (మేరీల్యాండ్),ఆగస్టు 19.(జర్నలిస్ట్ వార్త)**:కోవిడ్ మహమ్మారి చైనా లేబొరేటరీస్ నుంచి ప్రపంచంలోకి విస్తరించిందని అమెరికా చేసిన ప్రచారం అవాస్తవమని తేలిపోయింది. తాను చేసిన తప్పుల్ని చైనా మీదకు నెట్టి, ఆ దేశాన్ని అభాసుపాలు చేయాలనే ప్రయత్నాల గుట్టురట్టు అయ్యింది. కోవిడ్ సమయంలో అంతటి దుష్ప్రచారం తమ దేశంపై జరుగుతున్నా, చైనా భవిష్యత్ కార్యాచరణపై దృష్టి పెట్టిందే తప్ప, ఏనాడు ఏ దేశాన్ని నిందించలేదు. దీనితో భారతదేశంలో కూడా చైనా లేబరేటరీల నుంచే కోవిడ్ మహమ్మారి వచ్చిందనే ప్రచారాన్ని మిగతా2లో...




# ఫోటో జర్నలిస్టుగా చంద్రబాబు

# 22/ఎ సమస్యకు ఫాస్ట్ ట్రాక్ పరిష్కారం

● ప్రతి కేసును వేగంగా పరిష్కరించాలి ● పరిస్థితిని పర్యవేక్షించిన మంత్రి పొంగులేటి ● అధికారులకు టెలికాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం




**హైదరాబాద్,ఆగస్టు 19.(జర్నలిస్ట్ వార్త): న్యూస్):** నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న గందరగోళానికి త్వరితగతిన తెరదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫాస్ట్‌ట్రాక్ విధానంలో చర్యలు చేపట్టిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 22/ఎ జాబితాలో భూమి ఉందనే ఒక్క కారణంతోనే రిజిస్ట్రేషన్ దరఖాస్తులను తిరస్కరించవద్దని, ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి ఎలాంటి జాప్యం లేకుండా న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి పొంగులేటి 22/ఎ అంశంపై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లతో నిరంతరం సంప్రదింపులు జరిపారు. మంత్రి ఆదేశాల మేరకు కలెక్టర్లు సబ్ రిజిస్ట్రార్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంతో పాటు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ. 22/ఎ జాబితాలో భూమి ఉందనే కారణంతో మాత్రమే రిజిస్ట్రేషన్‌ను నిలిపివేయడం లేదా తిరస్కరించడం చేయవద్దని ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. సంబంధిత భూమి 22/ఎ నిషేధిత జాబితాలోకి ఎందుకు వచ్చింది? అందుకు సంబంధించిన రికార్డులు ఏమి చెబుతున్నాయి? ప్రస్తుతం భూమి వాస్తవ పరిస్థితి ఏమిటి? హక్కుదారుడి వద్ద ఉన్న మిగతా2లో...

## అర్హులు ఓటరు జాబితాలో..

# అనర్హులు జాబితా బయట

**- ఎన్నికల సంఘం సీఈవో సుదర్శన్ రెడ్డి స్పష్టం**




# పార్టీ లైన్ దాటిన కొండా సుస్మిత

**సిఎం రేవంత్ ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యాఖ్యలు**

**సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ కాంగ్రెస్ కమిటీ**




# ప్రశ్నిస్తే..అరెస్టులా?

● మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని హౌస్ అరెస్ట్

● నివాసాల వద్ద భారీగా మోహరించిన పోలీసులు



**హైదరాబాద్,ఆగస్టు 19.(జర్నలిస్ట్ వార్త):** ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం దారుణమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదారబాద్ సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రి సందర్శనకు బీఆర్ఎస్ పిలుపునిచ్చిన నేపథ్యంలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసానిని పోలీసు లు హౌస్ అరెస్టు చేశారు. కోకాపేట్‌లోని హరీశ్‌రావు నివాసం వద్ద నార్సింగి ఏసీపీ ఆధ్వర్యంలో పోలీసులు మోహరించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... ప్రశ్నిస్తే అరెస్టు చేయడం దారుణమన్నారు. కోకాపేటలోని హరీశ్‌రావు నివాసానికి నార్సింగ్ పోలీసులు వెళ్లి, వారిని బయటికి వెళ్లకుండా ముందుగానే హౌస్ అరెస్ట్ చేశారు. అరెస్ట్ విషయాన్ని తెలుసుకున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మిగతా2లో...

# 22/ఏ సమస్యకు ఫాస్ట్ ట్రాక్ పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

పత్రాలు ఏమిటి?
గతంలో జరిగిన రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ రికార్డుల్లోని వివరాలు ఏమిటి? వంటి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేని వాటికి రిజిస్ట్రేషన్ ఎందుకు సాధ్యం కాదో దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని, నిబంధనల ప్రకారం ముందుగా చెల్లించిన రిజిస్ట్రేషన్ ఫీజును తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

22/ఏభూముల విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు, ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రజల హక్కులను కాపాడుతూనే ప్రభుత్వ భూములను కూడా పరిరక్షిస్తూ, ప్రతి కేసును చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

22/ఏ సమస్యను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరిస్తున్న ప్రభుత్వ చర్యలకు ప్రత్యక్షంగా లబ్ది పొందిన కొందరు తమ అనుభవాన్ని వెల్లడించారు.

# ప్రశ్నిస్తే..అరెస్టులా?

(మొదటి పేజీ తరువాయి)

అక్కడికి చేరుకుని అరెస్టులకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులకు ఆస్పత్రి సందర్శనకు వెళ్లకుండా ఎలాంటి అనుమతి లేదని చెప్పడం సరికాదన్నారు. ఆస్పత్రుల్లోని డొల్లతనం, ప్రభుత్వ వైఫల్యాలు బయటపడతా యనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అరెస్టులకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వంలో హౌస్ అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. ఎన్ని అరెస్టులు చేసినా ప్రజా సమస్యలపై నిరంతరం బీఆర్ఎస్ తరపున పోరాటం చేస్తామన్నారు.

### ఎమ్మెల్యే తలసాని హౌజ్ అరెస్ట్

సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రిని సందర్శించేందుకు వెళ్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఆయనతో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను కూడా పోలీసులు నిర్బంధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఒకవైపు ప్రజా ప్రభుత్వం అని ప్రచారం చేసుకుంటూ మరోవైపు అక్రమ నిర్బంధాలు, తప్పుడు కేసులతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని విమర్శించారు. ప్రతిపక్ష నాయకులు ఆస్పత్రిని సందర్శించకుండా అడ్డుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఆస్పత్రి సందర్శనకు వెళ్తామంటే ప్రభుత్వానికి ఎందుకంత భయమని నిలదీశారు. అక్రమ నిర్బంధాలతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలనే ప్రభుత్వ వైఖరిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇలాంటి చర్యలకు త్వరలోనే ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# అర్హులు ఓటరు జాబితాలో..అనర్హులు జాబితా బయట

**హైదరాబాద్,ఆగస్టు 19.(జర్నలిస్ట్ వార్త):**అర్హులైన ఓటరు మిగలకూడదు.. అనర్హుడు ఓటరు జాబితాలో చేరకూడదని ఉన్నతాధికారులకు తెలంగాణ ఎన్నికల సంఘం సీఈవో సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఎన్నిక సంఘం కార్యాలయంలో ఎస్ఐఆర్ సర్-2026పై ఆయన కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓలు, ఈఆర్ఓలతో సీఈవో సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని వారిని ఆదేశించారు.
అనామలీస్, నో- మ్యాపింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

క్లకెయిమ్స్, అభ్యంతరాలను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఓటర్లకు నోటీసులు జారీ చేసి విచారణలు చేపట్టాలని తెలిపారు. జాబితాలోని కేసులను క్షుణ్ణంగా పరిశీలించాలని వారికి వివరించారు.

ఫారం 6, 6ం, 7, 8పై కెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారం చేయ్యాలన్నారు. ఓటర్లకు నోటీసుల వివరాలు బీఎల్‌వోలు స్పష్టంగా చెప్పాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నో- మ్యాపింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని వారికి సీఈవో సుదర్శన్ రెడ్డి వివరించారు.

# నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం

### - సంస్కరణలపై సుప్రీంలో విచారణ



**న్యూఢిల్లీ,ఆగస్టు 19.(జర్నలిస్ట్ వార్త):**నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం, జాతీయ పరీక్షల సంస్థలో సంస్కరణలకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పరీక్షల నిర్వహణలో శాశ్వత, సమగ్ర సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని కోర్టు స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణకు పటిష్ఠ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడింది. ఎన్‌టీఏలో చేపట్టిన సంస్థాగత సంస్కరణలు, ప్రశ్నపత్రాల భద్రత, పరీక్షల పారదర్శకత, సైబర్ భద్రత తదితర అంశాలపై పూర్తి వివరాలను అఫిడవిట్‌లో పొందుపరచాలని సుప్రీంకోర్టు కోరింది. కేవలం తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ ఆరాధే ధర్మాసనం ఈ వ్యవహారాన్ని విచారిస్తోంది. ఎన్‌టీఏలో సంస్కరణలను తాము పర్యవేక్షిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా వ్యవస్థాగత మార్పులు అవసరమని పేర్కొంది. ఎన్టీఏను సంస్థాగతంగా బలోపేతం చేయాలని, నీట్ పరీక్షల భద్రతకు శాశ్వత కమిటీ అవసరమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. విద్యార్థుల భవిష్యత్తు, విశ్వసనీయత కోసం ఎన్టీఏలో నిర్మాణాత్మక మార్పులు చేయాలని సూచించింది. నీట్-2026 ప్రశ్నపత్రం లీక్ నేపథ్యంలో పరీక్ష రద్దు చేయాల్సి రావడం, విద్యార్థులు ఎదుర్కొన్న ఇబ్బందుల తర్వాత ఎన్టీఏ పనితీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్తు లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎన్టీఏలో శాశ్వత సంస్కరణలు అమలు చేయడంపై సుప్రీంకోర్టు దృష్టి సారించింది.

# టేబుల్‌పై డిఎంకె అవినీతి ఫైల్స్

### వాటిని అప్పడే తెరిచేలా చేయకండి

### తమిళనాడు అసెంబ్లీలో సిఎం విజయ్ సంచలన వ్యాఖ్యలు

**చెన్నై,ఆగస్టు 19.(జర్నలిస్ట్ వార్త):**ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తమిళనాడు అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గత డీఎంకే ప్రభుత్వంలో మూడు శాఖల్లో జరిగిన అవినీతికి సంబంధించిన వివరాలు తన దగ్గర ఉన్నాయన్నారు. డీఎంకే నేతల అవినీతికి సంబంధించిన రెండు ఫైల్స్ తన టేబుల్‌పైనే ఉన్నాయని.. సమయం వచ్చినప్పుడు ఆ ఫైల్స్ తెరుస్తానని స్పష్టం చేశారు. తనను బలవంతం చేసి.. వాటిని ఇప్పుడే తెరిచేలా చేయొద్దని డీఎంకే నేతలకు వార్నింగ్ ఇచ్చారు. డీఎంకే ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్మాణ పనుల్లో చోటుచేసుకున్న అవకతవకలపై బుధవారం తమిళనాడు అసెంబ్లీలో చర్చ జరిగింది. చర్చ సందర్భంగా అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే సభ్యుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి విజయ్ డీఎంకే పార్టీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. 'ప్రజలకు ఎప్పుడు.. ఏం చెప్పాలో నాకు తెలుసు. అందుకే ప్రజలు మాపై నమ్మకంతో ఈ స్థానంలో కూర్చోబెట్టారు. ఉప ఎన్నికల సమయంలో నేను మాట్లాడతాను. ప్రజలకు కొంత మంచి జరగనివ్వండి' అని అన్నారు.

# కోవిడ్ విస్తరణ అమెరికా పాపమే!

(మొదటి పేజీ తరువాయి)

మోడీ సర్కారు నిరోధించేచర్యలు చేపట్టలేదు. కాలం గిర్రున తిరిగి, నిజం నిలకడ మీద ప్రపంచానికి తెలిసి వస్తున్నది. అసలు కోవిడ్ వైరస్‌పై ప్రయోగాలు చేసింది అమెరికానే అనీ, ఆ దేశం దానికోసం నిధుల్ని కూడా సమకూర్చిందని ఆ ఆపరేషన్‌లో భాగస్వాములు అయిన మాజీ అధికారులు ఇప్పుడు స్పష్టంచేస్తున్నారు. దీనిపై అమెరికాలో నమోదైన కేసుల్లో ఇప్పటికే పలువురు అరెస్టు అయ్యారు. కరోనా పరిశోధనలకు అమెరికా నిధులు సమకూర్చిం దని ఆ దేశ మాజీ అధికారి అంగీకరించారు. మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ప్రధాన వైద్య సలహాదారు డాక్టర్ ఆంథోనీ ఫౌచీ వద్ద సలహాదారుగా పని చేసిన డేవిడ్ మోరెన్స్ ఈ విషయాన్ని బహిరంగంగా వెల్లడించారు.కొవిడ్ వైరస్‌పై పరిశోధనలకు వెచ్చించిన నిధుల రికార్డులు, ఇతర పత్రాలను అధికారిక సిస్టమ్‌లో కాకుండా, చట్టాల నుంచి తప్పించుకోవడానికి వ్యక్తిగత ఇ-మెయిల్స్‌లో దాచినట్లు పేర్కొన్నారు. కొవిడ్ పరిశోధన గ్రాంట్లకు సంబంధించి ఏప్రిల్ 2020 నుంచి ఏజెన్సీకి అందిన ప్రజా రికార్డుల అభ్యర్థనలను అడ్డుకున్నట్లు డేవిడ్ మోరెన్స్‌పై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై అధికారులు ఆయనను విచారించగా.. తన తప్పును అంగీకరించారు. కోవిడ్ మహమ్మారి మొదలైన సమయంలో ఆంథోనీ ఫౌచీ 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అలర్జీ అండ్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్' (ఎన్ఐఏఐడీ) అధిపతిగా ఉండగా, తాను సహాయకుడిగా ఉన్నానని ఫెడరల్ కోర్టులో జరిగిన విచారణ సందర్భంగా మోరెన్స్ పేర్కొన్నారు. వుహాన్ ల్యాబ్ నుంచి కొవిడ్-19 ఉద్భవించిందన్న ఆరోపణల నేపథ్యంలో.. గబ్బిలాల్లోని కరోనా వైరస్‌లపై చేస్తున్న పరిశోధన గ్రాంటును నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ రద్దు చేయాలని నిర్ణయించుకుంది.అయితే, ఆ గ్రాంటును పునరుద్ధరించడానికి ల్యాబ్ నుంచి కొవిడ్ లీక్ అయిందన్న విషయాన్ని తప్పుడు కథనంగా చూపేలా సాయం చేస్తానని మోరెన్స్ చైనాలోని యాజమాన్యానికి హామీ ఇచ్చారని ప్రాసిక్యూటర్లు తెలిపారు. అందులో భాగంగానే కరోనా సహజసిద్ధంగా, జంతువుల నుంచే వ్యాప్తి చెందిందనే వాదనను బలంగా ప్రచారం చేయించారన్నారు. ఈ విషయం బయటకు రాకుండా ఉండేందుకు వారు ప్రభుత్వ ఇ-మెయిల్ ఖాతాకు బదులుగా మోరెన్స్ వ్యక్తిగత ఖాతాను ఉపయోగించి ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపినట్లు గుర్తించామన్నారు. దీంతో ఈ విషయంపై ఆంథోనీ ఫౌచీని కూడా విచారించే అవకాశం ఉంది. కరోనాపై ప్రమాదకర పరిశోధనల కోసం చైనాలోని వుహాన్ ప్రయోగశాలకు అమెరికా నుంచి నిధులు అందాయని, ఆ వైరస్ పుట్టుకపై వాస్తవాలను అగ్రరాజ్య ఉన్నతస్థాయి వ్యక్తులు తొక్కిపెట్టారని జూన్‌లో అమెరికా మాజీ డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బార్డ్ వెల్లడించారు. ఈ మొత్తం కుట్ర వెనుక ఉన్న వ్యక్తి.. అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌కు ప్రధాన వైద్య సలహాదారుగా పనిచేసిన ఆంథోనీ ఫౌచీ అని పేర్కొన్నారు. త్వరలో ఫౌచీని కూడా విచారించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది. ఈ కేసు విచారణలో కోవిడ్ మూలాల రికార్డులు దాచేందుకు కుట్ర పన్నినట్టు డేవిడ్ మోరెన్స్ చెప్పడం వల్ల ఇప్పుడు అంతర్జాతీయస్థాయిలో దీనిపై చర్చకు ప్రాధాన్యత ఏర్పడింది. అమెరికా అసలు రంగు బయటపడుతున్నదని పలు దేశాల్లో ప్రజల నుంచి నిరసనలు వ్యక్తం అవుతున్నాయి.

# లోక్‌సభ సీట్లు యథాతథంగా కొనసాగించాలి

(మొదటి పేజీ తరువాయి)

విరాళాల్లో చోటుచేసుకున్న అక్రమాలపై దేశవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పోరాటానికి పిలుపునిచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో తీసుకున్న నిర్ణయాలను సీనియర్ నేతలు కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్‌లు మీడియాకు వెల్లడించారు.
అరుణాలచల్ ప్రదేశ్‌లో చైనా ఆక్రమణలపై కేంద్రం సమాధానం చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. విదేశీ విధానంపైనా విమర్శలు గుప్పించింది. అనేక అంశాల్లో కేంద్రం వైఫల్యం చెందిందని ఆరోపించిన కాంగ్రెస్.. విద్యార్థులు, యువతతో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమాన్ని మరింత విస్తరించాలని సీడబ్ల్యూసీ నిర్ణయించింది. దేశవ్యాప్తంగా 800 నగరాలు, పట్టణాల్లో వీటిని నిర్వహించాలని, కొన్ని చోట్ల రాహుల్ పాల్గొంటారని పేర్కొంది.

# ఫోటో జర్నలిస్టుగా చంద్రబాబు

**అమరావతి,ఆగస్టు 19.(జర్నలిస్ట్ వార్త):**
వరల్డ్ ఫొటోగ్రఫీ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫొటో జర్నలిస్ట్‌గా మారారు. ఫొటో జర్నలిస్ట్‌లు అందరిని కలిపి సీఎం గ్రూప్ ఫొటో తీశారు. కెమెరా తీసుకుని తానే ఫొటో తీస్తానని చెప్పారు. వరల్డ్ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఫొటో జర్నలిస్ట్‌లు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఫొటో జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. చరిత్రను నమోదు చేస్తూ.. జ్ఞాపకాలను పదిలపరుస్తున్న ఫొటోగ్రాఫర్లకు సీఎం అభినందనలు తెలిపారు. మానవ అనుభవాలను, అద్భుతమైన చిత్రాలుగా ఆవిష్కరిస్తున్న ఫొటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు చెప్పారు. మీడియా, ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లను కలవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఫొటోగ్రాఫర్ల అంకితభావం, కళాత్మకత, నిరంతర కృషి అభినందనీయమని ప్రశంసించారు.

# సంస్థాగత బలోపేతం, సమిష్టి నాయకత్వం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, గ్రామస్థాయి నుంచి పార్టీ విస్తరణ, ప్రజా సమస్యలపై పోరాట కార్యాచరణ తదితర అంశాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తున్న డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ జిల్లాలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, నిజామాబాద్ కార్పొరేషన్ అర్బన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, కామారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, పీఏసీ సభ్యులు, డిసీసీ నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, సమిష్టి నాయకత్వం, ప్రజలతో మమేకమే లక్ష్యంగా ఈ సమావేశం విజయవంతంగా ముగిసింది.

# ప్రతి రైతుకు సకాలంలో రుణాలు అందాలి

(మొదటి పేజీ తరువాయి)

16,265 ప్రతిపాదనలు ఆమోదించినట్లు వెల్లడించారు. రుణాల కోసం వ్యాపారులను పూచీకత్తు నిబంధనలతో ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు.
క్యూర్, ప్యూర్, రేర్‌కు అనుగుణంగా ప్రత్యేక బ్యాంకింగ్ వ్యూహాలను రూపొందించాలని భట్టి విక్రమార్క సూచించారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా 'బ్యాంకింగ్ రోడ్‌మ్యాప్' సిద్ధం చేయాలని అన్నారు. 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యమని పేర్కొన్నారు. జనధన్ ఖాతాల్లో 19.13 లక్షల ఖాతాలు జీరో బ్యాలెన్స్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రతి గ్రామానికీ బ్యాంకింగ్ సేవలు అందేలా బిజినెస్ కరస్పాండెంట్లను మరింత క్రియాశీలం చేయాలని ఆదేశించారు.

# ఉచిత పథకాల పేరుతో ప్రజాధనం వృథా

(మొదటి పేజీ తరువాయి)

లాభాల్లోకి తెచ్చి.. ఆ డబ్బును ఉచిత పథకాలకు ఖర్చు చేయొచ్చు కదా అని ధర్మాసనం అభిప్రాయ పడింది. భూసేకరణలో న్యాయం జరగక బాధితులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని హైకోర్టు పేర్కొంది. భూ బాధితుల సమస్యలపై ప్రభుత్వం ఏం చేస్తుందో గురువారం చెప్పాలని ఆదేశించింది. తదుపరి విచారణను మరుసటి రోజుకు వాయిదా వేసింది. కాగా, కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్‌పై ఉన్న స్టేను ఎత్తివేయాలని తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాదులు హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ రెండు పథకాల లబ్దిదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్‌పై ఉన్న స్టేను ఎత్తి వేయటంపై హైకోర్టు గురువారం నిర్ణయం తీసుకోనుంది.

# పార్టీ లైన్ దాటిన కొండా సుస్మిత

- సిఎం రేవంత్ ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యాఖ్యలు
- సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ కాంగ్రెస్ కమిటీ



**హైదరాబాదఆగస్టు 19.(జర్నలిస్ట్ వార్త)::** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కుమార్తె కొండా సుస్మిత వ్యవహారంపై తెలంగాణ పీసీసీ అగ్రహం వ్యక్తం చేసింది. సుస్మిత వ్యాఖ్యలపై ఆమె తల్లి కొండా సురేఖను వివరణ కోరాలని నిర్ణయించింది. మరోవైపు కొండ సుస్మితపై క్రమశిక్షణ కమిటీ ఇప్పటికే సీరియస్ అయిన సంగతి తెలిసిందే. ఆమెపై కఠిన చర్యలకు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ సిద్ధమవుతోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్ఠను దెబ్బతీసేలా సుస్మిత వ్యాఖ్యలు ఉన్నాయని ఆ కమిటీ చైర్మన్ మల్లు రవి తీవ్రంగా ఖండించారు. పార్టీకి సంబంధించిన లక్ష్మణ రేఖను ఎవరు అతిక్రమించినా చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలపై పూర్తి సమాచారాన్ని తెప్పించుకున్న తర్వాత ఆమెపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇంకో వైపు ఈ వ్యవహారంపై తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్ ఆరా తీశారు. ఈ వ్యవహారంపై పూర్తి నివేదిక అందజేయాలని ఇప్పటికే టీపీసీసీ చీఫ్‌ను ఆమె కోరిన విషయం విదితమే. వరంగల్ జిల్లా గీసుకొండలో బుధవారం మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను ఆమె అభిమానులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో పరకాల నుంచి తాను బరిలో దిగుతానని ప్రకటించారు. పార్టీ అధిష్ఠానం తనకు టికెట్ ఇవ్వకున్నా.. ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని వెల్లడించారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డిపై కీలక వ్యాఖ్యలు చేశారు. సుస్మిత వ్యాఖ్యలు మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆమె వ్యాఖ్యలపై పార్టీ సీరియస్ అయింది.

# రంజిత్ గౌడ్‌రమ్యల వివాహ వేడుకకు హాజరైన మార్నేని రవీందర్‌రావు



**ఐనవోలు/ ఆగస్టు 19 (జర్నలిస్ట్ వార్త):** ఐనవోలు మండలంలోని ఎఫ్ఎస్‌సీఎస్ ఫంక్షన్ హాల్‌లోని రెడ్డిపాలెం ఎక్స్‌రోడ్ అంబేద్కర్‌నగర్‌లో ఈగ దామోదర్ దంపతుల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన రంజిత్ గౌడ్‌రమ్యల వివాహ వేడుకకు మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పులి శ్రీను, వెంకట్, అన్వర్, అఫ్సర్, రాజు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోండి.

**-తిరుమల సుధాకర్ రెడ్డి.**



**బయ్యారం/ఆగస్టు 19 (జర్నలిస్ట్ వార్త);**
కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టులో జరుగుతున్న న్యాయ ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వంపై కుట్రగా చిత్రీకరిస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని బయ్యారం మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుమల సుధాకర్ రెడ్డి మండిపడ్డారు.న్యాయస్థాన ప్రక్రియలను రాజకీయం చేస్తూ పేదలను భయభ్రాంతులకు గురిచేయడం మానుకోవాలని ఆయన హితవుపలికారు.గత బిఆర్ఎస్ పాలనలో ఈ పథకాల అమలులో తీవ్ర జాప్యం,అవినీతి చోటుచేసుకున్నాయని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అర్హులకు వేగంగా సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి తెలిపారు.

# సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేయాలి



**మహబూబాబాద్/ ఆగస్టు 19 (జర్నలిస్ట్ వార్త):** పోలీస్ సిబ్బంది సంక్షేమంతో పాటు శాఖలో సమన్వయం, క్రమశిక్షణ పెంపొందించేలా నూతన పోలీస్ అధికారుల సంఘం పనిచేయాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ సూచించారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ అధికారుల సంఘం 2026 ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన కార్యవర్గం బుధవారం ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసింది.సంఘం అధ్యక్షుడు ఎస్. చంద్రశేఖర్ (ఏఆర్‌పీసీ 433) ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు బి. సోములు (ఆర్ఐ ఎంటీఓ), బి. వెంకన్న (ఎస్సై, నరసింహులపేట), కార్యదర్శి జి. శేఖర్ (ఆర్ఎస్ఐ), సంయుక్త కార్యదర్శి బి. రామయ్య (ఏఆర్‌పీసీ 1094), ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. అనిల్ (పీసీ-06, మహబూబాబాద్ టౌన్ పీఎస్), కోశాధికారి ఎల్. మంగీలాల్ (పీసీ-78, డోర్నకల్ పీఎస్)తో పాటు కార్యవర్గ సభ్యులు లింగస్వామి, సుప్రజ, సురేష్, నాగమణి, ఈ. సురేష్, యాకన్నగౌడ్ తదితరులు ఎస్పీని కలిశారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఎస్పీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ సిబ్బంది సమస్యలను పరిష్కరించడంలో సంఘం కీలక పాత్ర పోషించాలని, శాఖలో పరస్పర సమన్వయాన్ని పెంచుతూ విధి నిర్వహణలో క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించేలా సంఘం శాఖకు సహకరించాలని ఆకాంక్షించారు.పోలీస్ అధికారుల సంఘం ఎన్నికల నోడల్ అధికారిగా ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఎన్నికల పరిశీలకుడిగా ఇన్‌స్పెక్టర్ హతీరామ్, సీఐ వినయ్, ఎస్సై దీపిక వ్యవహరించారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం, ఎన్నికల ప్రక్రియలో వారు పాల్గొన్నారు.

# కోతుల దాడులతో బెంబేలు

### దామెరలో ఇద్దరికి గాయాలు.. పట్టించుకోని అధికారులు?



**ఎల్కతుర్తి/ఆగస్టు 19 (జర్నలిస్ వార్త):** దామెర గ్రామంలో కోతుల బెడద రోజురోజుకూ తీవ్రమవుతోంది. కోతుల గుంపులు ఇళ్ల వద్ద, వీధుల్లో సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. బుధవారం గ్రామానికి చెందిన డీలర్ రవి, జంపాల మురళిపై కోతులు దాడి చేసి గాయపరిచాయి. దీంతో గ్రామస్థులు ఆందోళనకు గురవుతున్నారు.గతేడాది కోతులను పట్టించేందుకు ఒక్కో ఇంటి నుంచి రూ.500 చొప్పున వసూలు చేసినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామస్థులు వాపోతున్నారు. అప్పట్లో కోతులను పట్టించినప్పటికీ కొద్ది రోజులకే మళ్లీ గ్రామంలో వాటి సంచారం పెరిగిందన్నారు. ప్రస్తుతం వీధుల్లో ఎక్కడ చూసినా కోతుల గుంపులే కనిపిస్తున్నాయని తెలిపారు.

**ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని.:**కోతుల దాడుల భయంతో చిన్నారులు, వృద్ధులు ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారని గ్రామస్థులు చెబుతున్నారు. నిత్యావసరాల కోసం బయటకు వెళ్లడంతోపాటు పనులకు వెళ్లే సమయంలోనూ అప్రమత్తంగా ఉండాల్సి వస్తోందన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోతుల బెడదను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని, దాడులకు గురవుతున్న ప్రజలకు రక్షణ కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు. కోతులను పట్టించి గ్రామం నుంచి తరలించడంతోపాటు భవిష్యత్తులో సమస్య పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# బయ్యారం మండల విప్లవోద్యమంలో చేపూరి రంగన్న పాత్ర మరువలేనినది.





**బయ్యారం,ఆగస్టు 19.(జర్నలిస్ట్ వార్త)**
పీడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏజెన్సీ ప్రాంత విప్లవోద్యమంలో చేపూరి రంగన్న నిర్వహించిన పాత్ర విస్మరించలేనిదని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య,పార్టీ మండల కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణలు పేర్కొన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజన్ సీనియర్ నాయకులు చేపూరి రంగన్న 5వ వర్ధంతి సందర్భంగా బయ్యారం, కారుకొండలలో ఆయన సంస్మరణ సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఐలయ్య,మురళీకృష్ణలు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసి గిరిజనుల కూలి రేట్ల పెరుగుదల కోసం,వారి జీవనాధారమైన పోడు భూముల సాధన కోసం రంగన్న విశేషమైన కృషి చేశాడని,పేద ప్రజల పక్షాన నిలబడినందుకే ప్రజావ్యతిరేకులు ఆయన ఇంటిని దగ్ధం చెయ్యడం లాంటి చర్యలకు పాల్పడ్డారని అన్నారు.పోలీసు నిర్బంధం అనుభవించి జైలు జీవితం గడిపినప్పటికీ ఏనాడు ప్రజలను, విప్లవోద్యమాన్ని రంగన్న వదిలిపెట్టలేదని,తుది శ్వాస దాకా విప్లవోద్యమంలో కొనసాగాడని,అనేక ఆటుపోట్ల నడుమ ప్రజలకు అండగా నిలబడి మూడుసార్లు ఉమ్మడి కంబాలపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గా ఎన్నికై ఆదర్శవంతమైన ప్రజా ప్రతినిధిగా నిలిచాడని వారు కొనియాడారు.నేటి యువతరం చేపూరి రంగన్న ఆశయాలను ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం,తుడుం వీరభద్రం, ఏపూరి వీరభద్రం,బీరెడ్డి సంగయ్య, యాకూబ్ పాషా,వీరబోయిన ఐలయ్య,మేకపోతుల నాగేశ్వరరావు, బానోత్ నరసింహ,సజ్జ జలంధర్,శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# రామారం, కోనాపురంలో ఎమ్మార్పీఎస్‌ఎంఎస్‌పీ కమిటీలు





**వర్ధన్నపేట/ఆగస్టు 19 (జర్నలిస్ట్ వార్త):**
వర్ధన్నపేట మండలం రామారం గ్రామంతో పాటు వర్ధన్నపేట పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 7వ డివిజన్ కోనాపురంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నూతన గ్రామ కమిటీలను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఆయా గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు.
రామారంలో చిలుముల అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎంఎస్‌పీ మాజీ అధ్యక్షుడు ముత్యాల మల్లేశం మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు చాడ కరుణాకర్ మాదిగ హాజరయ్యారు. మందకృష్ణ మాదిగ ఉద్యమ చరిత్రను వివరించిన నాయకులు పీడిత వర్గాల హక్కుల సాధన, అంటరానితనం నిర్మూలన, ప్రభుత్వ హామీల అమలు కోసం జరిగే పోరాటాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రామారం కమిటీలు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా చిలుముల ఏలియా మాదిగ, అధికార ప్రతినిధిగా చిలుముల సుమన్ మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా చిలుముల శ్యాంసుందర్, చిలుముల కోటి మాదిగలను ఎన్నుకున్నారు. ఎంఎస్‌పీ అధ్యక్షుడిగా చిలుముల దయాకర్ మాదిగ, అధికార ప్రతినిధిగా చిలుముల ఎల్లయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా చిలుముల జీవన్, చిలుముల సోమయ్య మాదిగలను ఎంపిక చేశారు.
కోనాపురం కమిటీలు: ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా ఎలికట్టే అజయ్ మాదిగ, అధికార ప్రతినిధిగా ఎలికట్ట చరణ్ మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా ఎలికట్ట యాకయ్య, ఎలికట్ట నరేందర్ మాదిగలను ఎన్నుకున్నారు. ఎంఎస్‌పీ అధ్యక్షుడిగా మంద ప్రభాకర్ మాదిగ, ప్రజా ప్రతినిధిగా ఇలవెల్లి ఏసోబు మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా ఎలికట్ట సురేష్, గడ్డం మల్లేశం మాదిగలను ఎంపిక చేశారు. రెండు గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్ష్య సాధనకు అభ్యుదయ సొసైటీని వినియోగించుకోవాలి

### రిటైర్డ్ అధికారి ఎల్.వందనకుమార్







**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో ఆగస్టు 19 (జర్నలిస్ వార్త):** యువత తమ లక్ష్యాలను సాధించేందుకు అభ్యుదయ సోషల్ సర్వీస్ సొసైటీ అందించే సలహాలు, సూచనలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అదనపు డైరెక్టర్ (రిటైర్డ్) ఎల్.వందనకుమార్ పిలుపునిచ్చారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని దేవునూరు రోడ్డు సమీపంలో బుధవారం అభ్యుదయ సోషల్ సర్వీస్ సొసైటీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.
విద్యార్థులు, పేద ప్రజలకు అండగా నిలిచి సేవలందించాలనే లక్ష్యంతో సొసైటీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సమాజాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషించాలని సూచించారు.

**సేవే ప్రధాన లక్ష్యం**

సొసైటీ ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంస్థ ప్రధాన లక్ష్యాలను వివరించారు. సొసైటీ పేరిట బ్యాంకు ఖాతా ఏర్పాటు చేయడంతో పాటు ఆరోగ్యం, విద్య, సామాజిక అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. స్వయం ఉపాధి, చేతివృత్తులు, జీవనోపాధి నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వడం, పేదరిక నిర్మూలన, సామాజిక న్యాయం కోసం పనిచేయడం సంస్థ ఉద్దేశమన్నారు.
వృద్ధులు, మహిళలు, దివ్యాంగులకు సహాయ సహకారాలు అందించడం, ప్రజా సంక్షేమం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం, దేశభక్తి, జాతీయ సమైక్యతను పెంపొందించడం వంటి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు.

**యువత పెడదారి పట్టొద్దు**

ఎంపీడీవో అనిల్‌కుమార్ మాట్లాడుతూ సొసైటీ కుల, మత భేదాలకు అతీతంగా సేవలందించడం అభినందనీయమన్నారు. సభ్యులు నెలవారీగా చందాలు సమకూర్చుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు.
దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందని, అయితే ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా, సెల్‌ఫోన్ వినియోగం యువతపై ప్రతికూల ప్రభావం చూపుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. సాంకేతికతను మంచి కోసం వినియోగించుకోవాలని సూచించారు. జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను అనుభవిస్తూ విలువలను అలవర్చుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా, గ్రామ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, సొసైటీ ప్రధాన సలహాదారు కొట్టే రవీందర్, ఉపాధ్యక్షుడు గంగారపు భాస్కరరావు (రిటైర్డ్ టీచర్), ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా గణాంక అధికారి, సంయుక్త కార్యదర్శి పొలిమారి అనిల్‌కుమార్, ప్రచార కార్యదర్శి ఎన్.విద్యాసాగర్, కోశాధికారి పొలిమారి సుఖేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అభయహస్తం రూ.12 లక్షలు ఎక్కడ?

### హామీ ఇచ్చి.. అమలులో జాప్యమెందుకు?

### 21న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్‌టేబుల్

### ప్రజా సంఘాలు, రాజకీయ ప్రతినిధులు తరలిరావాలి: ఉపేందర్ మాదిగ



**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో ఆగస్టు 19 (జర్నలిస్ వార్త):**ఎస్సీలకు డా. బీఆర్ అంబేద్కర్ అభయహస్తం కింద రూ.12 లక్షలు అందిస్తామని హామీ ఇచ్చి.ప్రభుత్వం అమలు చేయడంలో జాప్యం చేయడంపై మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఆగ్రహం వ్యక్తం చేసింది. హామీ మేరకు వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న ప్రజా సంఘాలు, రాజకీయ ప్రతినిధుల రౌండ్‌టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల డిక్లరేషన్ సభలో దళితులకు అంబేద్కర్ అభయహస్తం కింద రూ.12 లక్షలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. హామీ ఇచ్చి ఇంతకాలం గడుస్తున్నా అమలు చేయకపోవడం దళితులను మోసం చేయడమేనని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పథకాన్ని అమలు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.దళితులకు రూ.12 లక్షల ఆర్థిక సాయం అందించే వరకు మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని ఉపేందర్ మాదిగ స్పష్టం చేశారు. హామీల అమలుపై భవిష్యత్ కార్యాచరణను రౌండ్‌టేబుల్ సమావేశంలో చర్చిస్తామని తెలిపారు.ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# ఎస్ఐఆర్ ప్రక్రియలో పకడ్బందీ చర్యలు

**మ్యాపింగ్ కాని, అనామలీస్ ఓటర్లకు నోటీసులు ఇవ్వాలి -క్లెయిమ్‌లు, అభ్యంతరాలను గడువులోగా పరిష్కరించాలి**

**అర్హత ఉన్న ప్రతి ఓటరు హక్కును కాపాడాలి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్‌రెడ్డి**

**కేసముద్రం/ఆగస్టు 19 (జర్నలిస్ వార్త):** ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి లోపాలకు తావులేకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్షించారు. మహబూబాబాద్ జిల్లా నుంచి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి స్నేహ శబరిష్ ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఆగస్టు 17న విడుదల చేసిన డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో అన్ని స్థాయిల్లో సమావేశాలు నిర్వహించాలని సీఈవో సూచించారు. జాబితా వివరాలను వారికి అందజేసి, వారి నుంచి వచ్చే క్లెయిమ్‌లు, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం స్వీకరించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారీగా గుర్తించిన మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ కేసులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. సంబంధిత ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, తమ వివరణలు, అవసరమైన పత్రాలు సమర్పించుకునే





అవకాశం కల్పించాలని తెలిపారు. నోటీసుల అనంతరం అందే వివరణలు, పత్రాలను నిబంధనల మేరకు పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఐఆర్‌లో ప్రతి దశను క్షుణ్ణంగా పర్యవేక్షిస్తూ, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ గుర్తించిన వారికి నోటీసులు జారీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ స్నేహ శబరిష్ తెలిపారు. డ్రాఫ్ట్ జాబితాపై వచ్చే ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని చెప్పారు. అర్హత ఉన్న ప్రతి ఓటరు హక్కును పరిరక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్‌కుమార్, తొర్రూరు ఆర్డీవో గణేష్, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్‌కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్‌కుమార్, మహబూబాబాద్ తహసీల్దార్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యం

**రైతు సంక్షేమం, తాగునీరు, విద్య, వైద్యానికి ప్రాధాన్యం**






**తల్లాడ/ఆగస్టు 19 (జర్నలిస్ వార్త):** గ్రామాల సమగ్ర అభివృద్ధితో పాటు రైతు సంక్షేమం, తాగునీటి సమస్యల పరిష్కారం, విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని మండల ప్రత్యేక అధికారి మల్లేశం సూచించారు. తల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, రైతులకు వ్యవసాయ శాఖ అందిస్తున్న సేవలు, వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాలు, పాఠశాలల పనితీరు, ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా తాగునీటి సరఫరా, రెవెన్యూ శాఖకు సంబంధించిన అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఆయా శాఖల అధికారులు తమ పరిధిలోని కార్యక్రమాలు, సమస్యలను వివరించారు. గ్రామస్థాయిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి సత్వరమే పరిష్కరించాలని ప్రత్యేక అధికారి అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి హాజరైన మల్లేశంను తహసీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి, ఎంపీడీవో ఏ. శ్రీధర్‌రాజు తదితరులు శాలువాతో సత్కరించారు. సమావేశంలో తహసీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి, ఎంపీడీవో ఏ. శ్రీధర్‌రాజు, ఎంపీవో హరికృష్ణ, మండల వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాత ఆయకట్టుకు ఇక జలకళ : కడియం

**యాసంగి నాటికి రెండు పంటలకు నీరందిస్తాం**

**కాలువల పునరుద్ధరణకు నెల రోజుల్లో ప్రతిపాదనలు**

**దేవాదుల రిజర్వాయర్లలో 50 శాతానికి పైగా నిల్వలు**

**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో ఆగస్టు 19 (జర్నలిస్ట్ వార్త):** ధర్మసాగర్, ఘనపూర్, అశ్వరావుపల్లి రిజర్వాయర్ల కింద ఉన్న పాత ఆయకట్టుకు ఇక సాగునీటి కష్టాలు లేకుండా చేస్తామని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పంట కాలువలను పునరుద్ధరించి వచ్చే యాసంగి నాటికి పూర్తి ఆయకట్టుకు రెండు పంటలకు నీరందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందుకోసం రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి నెల రోజుల్లోగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ధర్మసాగర్ రిజర్వాయర్ నక్కల తూము నుంచి బుధవారం కడియం శ్రీహరి సాగునీటిని విడుదల చేశారు. తొలిసారిగా నక్కల తూము ద్వారా నీరు విడుదల కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి నెల రోజులుగా దేవాదుల ద్వారా రిజర్వాయర్లను నింపుతున్నామని చెప్పారు. ప్రస్తుతం దేవాదుల పరిధిలోని రిజర్వాయర్లలో 50 శాతానికి పైగా నీటి నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. అన్ని రిజర్వాయర్ల





నుంచి సాగునీరు విడుదల చేస్తున్నామని, కాలువల ద్వారా వచ్చే నీటిని రైతులు పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు.

**ఆరేళ్ల కలకు కదలిక.**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించాలనే ఉద్దేశంతో దేవాదుల ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టినట్లు కడియం గుర్తుచేశారు. దేవాదుల ద్వారా ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా రూపకల్పన చేయగా, మూడు లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించినట్లు తెలిపారు.

ధర్మసాగర్, ఘనపూర్, అశ్వరావుపల్లి రిజర్వాయర్ల కింద ఉన్న పాత ఆయకట్టుకు పూర్తి స్థాయిలో నీరందించేందుకు కాలువల పునరుద్ధరణ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి కాలువల పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

**చివరి ఆయకట్టు వరకు నీరు.**

నక్కల తూము నుంచి విడుదలైన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కడియం తెలిపారు. కాలువల సర్వే, పునరుద్ధరణ పనుల్లో రైతుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు పది మంది రైతులతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. వచ్చే యాసంగి నుంచి రిజర్వాయర్ల కింద ఉన్న పాత ఆయకట్టు మొత్తానికి రెండు పంటలకు సాగునీరు అందించడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ సీఈ సుధీర్, ఎస్ఈ మంగీలాల్, తాసిల్దార్ బావ్ సింగ్ ఎంపీడీవో అనిల్ కుమార్ గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా, డీఈలు, ఏఈలు, వివిధ గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే హెచ్ 143కు నూతన కమిటీ



**కేసముద్రం/ఆగస్టు 19 (జర్నలిస్ వార్త):** కేసముద్రం మండల పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల టీయూడబ్ల్యూజే హెచ్ 143 అనుబంధ మండల కమిటీని మంగళవారం సాయంత్రం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వార్త దినపత్రిక విలేకరి ఏసల్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా సోమారపు శ్రీరాములు, జన్ను శ్రీను, ప్రధాన కార్యదర్శిగా కూన శ్రీను ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా పందుల రవిచంద్ర, వల్లాల కాశ్మీనాథ్, కోశాధికారిగా వేల్పుల రేవంత్‌యాదవ్‌ను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా మిట్టగడుపుల మహేందర్, గాజుల రవి, చంద్రగిరి వంశీకృష్ణ, శీలం దామోదర్, బోడ ప్రశాంత్‌లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీయూడబ్ల్యూజే హెచ్ 143 నిరంతరం అండగా నిలుస్తుందన్నారు. జర్నలిస్టులంతా ఐక్యంగా పనిచేస్తూ యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని కోరారు. మండలం నుంచి అధిక సంఖ్యలో సభ్యత్వాలను నమోదు చేయించి యూనియన్‌ను పటిష్ఠం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కో-కన్వీనర్ గాడిపెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 9న చలో వరంగల్‌ను విజయవంతం చేయాలి

**అసమానతలు లేని సమాజ నిర్మాణమే ఎమ్మార్పీఎస్ లక్ష్యం -యాదాద్రి జిల్లా ఇన్‌చార్జి బిర్రు మహేందర్ మాదిగ**

**రామన్నపేట/ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త);**

సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్‌చార్జి బిర్రు మహేందర్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం రామన్నపేట మండల కేంద్రంలోని ఎన్‌వీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మార్పీఎస్ఎంఎస్‌పీ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగల హక్కులు, ఆత్మగౌరవం కోసం 33 ఏళ్లుగా ఉద్యమం కొనసాగుతోందన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా అర్హులకు న్యాయం జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మాదిగ జాతిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు.

**నూతన కమిటీల ఏకగ్రీవ ఎన్నిక**

సమావేశంలో రామన్నపేట మండల ఎమ్మార్పీఎస్ నూతన



కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నోముల చిరంజీవి మాదిగ, అధికార ప్రతినిధిగా మేడి కృష్ణ మాదిగ, ఉపాధ్యక్షుడిగా బందెల నరసింహులు మాదిగ, ప్రధాన కార్యదర్శిగా కక్కిరేణి రవీందర్ మాదిగ, కార్యదర్శులుగా కొండగడప చింటూ మాదిగ, బందెల వెంకన్న మాదిగ ఎన్నికయ్యారు.

ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడిగా బొడ్డు శంకరయ్య మాదిగ, అధికార ప్రతినిధిగా వంగాల మారయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శిగా మంటి మల్లేష్ మాదిగ, యువసేన మండల అధ్యక్షుడిగా మేడి నవీన్ మాదిగను ఎన్నుకున్నారు. జిల్లా సీనియర్ నాయకులు దండోరా మల్లేష్ మాదిగ, నల్ల స్వామి మాదిగ, నోముల విష్ణు మాదిగలను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులకు బిర్రు మహేందర్ మాదిగ నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా రాష్ట్ర నాయకుడు నకిరకంటి మొగులయ్య మాదిగ, ఉద్యోగుల రాష్ట్ర నాయకుడు బొడ్డు సురేందర్ మాదిగ, ఉత్తటూరు సర్పంచ్ కోళ్ల రామకృష్ణ, దుబ్బాక మాజీ సర్పంచ్ గట్టు యాదయ్య మాదిగ, మంద చంద్రయ్య మాదిగతో పాటు వివిధ గ్రామాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్వశాంతిలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

**40 మందికి చూపులో లోపాలు గుర్తింపు**

**సత్తుపల్లి/ఆగస్టు 19 (జర్నలిస్ వార్త):**

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ విశ్వశాంతి విద్యాలయంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. హీరా ఐ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ హీరాలాల్ నేతృత్వంలో విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. శిబిరంలో సుమారు 40 మంది విద్యార్థులకు చూపులో లోపాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. కంటి ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం, ఆహారపు అలవాట్లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళ్లపై ఒత్తిడి తగ్గించుకోవడంతో పాటు కంటి సమస్యలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని పాఠశాల నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు పసుపులేటి నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు, హీరా ఐ కేర్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.




# పాలిటెక్నిక్ విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ కదం

**శక్తి పాలసీ వెనక్కి తీసుకోవాలి..**

**రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి హెచ్చరిక**

**పరకాల/ఆగస్టు 19 (జర్నలిస్ట్ వార్త):** పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ కదం తొక్కింది. పరకాల పాలిటెక్నిక్ కళాశాల నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు బుధవారం సుమారు 250 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి బొచ్చు ఈశ్వర్, పరకాల పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థులపై ప్రభావం చూపే శక్తి పాలసీని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్‌బీటీఈటీ బోర్డును అభివృద్ధి చేయడంతో పాటు హాస్టళ్లు, ప్రయోగశాలలు, కళాశాల భవనాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.








అధ్యాపకులు, సిబ్బంది సర్వీస్ నిబంధనలకు రక్షణ కల్పించాలని అన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే ఆలోచన లేదని ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కోకిల సాయితేజ, పట్టణ కార్యదర్శి ఎండీ అఫ్రోజ్, నాయకులు విక్కీ, ప్రశాంత్, రాహుల్, నాగరాజు, అభినవ్, బన్నీతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్య సేవలపై డీఎంహెచ్‌వో ఆరా

**ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో తనిఖీ.. టీకాల కార్యక్రమంపై పరిశీలన**



**హసన్‌పర్తి/ఆగస్టు 19 (జర్నలిస్ వార్త):** గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ.అప్పయ్య క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బుధవారం హసన్‌పర్తి పీహెచ్‌సీ పరిధిలోని జయగిరి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించిన ఆయన. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, వ్యాధి నిరోధక టీకాల అమలు తీరుపై ఆరా తీశారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర భవనాన్ని గ్రామస్థులతో కలిసి పరిశీలించారు. అనంతసాగర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించి అక్కడ అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న ఆరోగ్య కేంద్ర భవనాన్ని టీజీ ఎంఐడీసీ ఏఈ రత్నాకర్, సర్పంచ్, గ్రామస్థులతో కలిసి తనిఖీ చేశారు. ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా అందేలా సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని డీఎంహెచ్‌వో సూచించారు. ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం లేకుండా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట హసన్‌పర్తి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రీరాం భార్గవ్, జయగిరి సర్పంచ్ వెంకటేశ్వర్లు, అనంతసాగర్ సర్పంచ్ దయాకర్, పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ మల్లేశ్, హెల్త్ సూపర్‌వైజర్ లచ్చు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## దిశా కమిటీ చైర్మన్ రఘురాం రెడ్డి






**ఖమ్మం/ఆగస్టు 19 (జర్నలిస్ వార్త):** అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని దిశా కమిటీ చైర్మన్, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. పనుల్లో జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సూచించారు. కేంద్ర పథకాల అమలులో జాప్యాన్ని సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్‌దత్‌తో కలిసి రఘురాం రెడ్డి అధ్యక్షతన దిశా కమిటీ సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై చర్యల నివేదికను పరిశీలించారు. జాతీయ రహదారులు, నీటిపారుదల, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, వ్యవసాయం, పౌరసరఫరాలు, విద్య, వైద్యం తదితర శాఖల పనుల పురోగతిపై సమీక్షించారు.

**భూసేకరణ సమస్యలు పరిష్కరించాలి**

జాతీయ రహదారుల పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఎంపీ ఆదేశించారు. భూసేకరణకు సంబంధించిన సమస్యలను త్వరగా పరిష్కరించి పనులకు ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. నిధులు, అనుమతుల విషయంలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వ స్థాయిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పంచాయతీరాజ్ శాఖలో పూర్తయిన పనులను సంబంధిత స్థానిక ఎమ్మెల్యేలకు అప్పగించాలని, ఉపాధి హామీ పథకం కింద మంజూరైన వీఓ భవనాల వివరాలతో నివేదిక సమర్పించాలని సూచించారు. ఎంపీ ల్యాడ్స్ ద్వారా మంజూరైన తాగునీటి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు**

గురుకులాలు, పాఠశాలల్లో ముందస్తు సమాచారం లేకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని రఘురాం రెడ్డి ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, తరగతి గదుల్లో బోధన తీరును పరిశీలించాలన్నారు. ప్రభుత్వ నిధులతో విద్యార్థుల కోసం చేపడుతున్న కార్యక్రమాల ప్రయోజనం వారికి పూర్తిగా అందేలా అధికారులు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

సన్నబియ్యం అక్రమాలపై నిఘా

సన్నబియ్యం పంపిణీలో అక్రమాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని ఎంపీ సూచించారు. బ్లాక్‌మార్కెటింగ్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదన్నారు. అక్రమాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**అమృత్ పనులు వేగవంతం**

అమృత్ 2.0 కింద పట్టణాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. డ్రైనేజీ, తాగునీటి పనులను వేగవంతం చేయడంతో పాటు విలీన ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అవసరమైన భూ కేటాయింపులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

డిసెంబరులోగా రైల్వే స్టేషన్ పనులు

ఖమ్మం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి డిసెంబర్ 2026లోగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ ఆదేశించారు. పార్కింగ్ సౌకర్యం మెరుగుపరిచేందుకు రైల్వే భూముల మార్పిడి ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ల్యాండ్ డెవలప్‌మెంట్ మాస్టర్‌ప్లాన్‌కు త్వరగా ఆమోదం పొందేలా చర్యలు చేపట్టాలని అన్నారు.

**డీఎంఎఫ్‌టీ నిధులపై నివేదిక**

డీఎంఎఫ్‌టీ నిధుల వినియోగంపై పూర్తి నివేదిక సమర్పించాలని, కమిటీ సమావేశాన్ని త్వరగా నిర్వహించి ఇకపై క్రమం తప్పకుండా సమావేశాలు జరిగేలా ప్రణాళిక రూపొందించాలని రఘురాం రెడ్డి సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతులపై సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు.

**షెడ్యూల్ ప్రకారమే హైవే పనులు**

కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ వరంగల్‌ఖమ్మం గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం కొనసాగుతున్నాయని తెలిపారు. ఏఐబీపీఎస్ఆర్ఎస్‌పీ స్టేజ్2 కింద ఈ ఏడాది 8.6 కిలోమీటర్ల పనుల్లో 41 శాతం పూర్తయ్యాయని వివరించారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ఫేజ్1లో రెండు వంతెనలు, 16 రహదారుల పనులు పూర్తయ్యాయని తెలిపారు.

జిల్లాలో 1.79 లక్షల మందికి నెలకు సుమారు రూ.46 కోట్ల పింఛన్లు అందుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద 70,620 గ్యాస్ కనెక్షన్లు అందించినట్లు చెప్పారు. జిల్లాలో 4.73 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని, బయోమెట్రిక్ విధానంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

## అధికారులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశం





**హసన్‌పర్తి/ఆగస్టు 19 (జర్నలిస్ వార్త):** రోడ్డు విస్తరణ పనుల్లో నాణ్యతకు పెద్దపీట వేయాలని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులను త్వరితగతిన పూర్తిచేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధికారులను ఆదేశించారు. హసన్‌పర్తి మండలం 1వ డివిజన్ పరిధిలోని పలివెల్పుల గ్రామంలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను బుధవారం స్థానికులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్దేశిత సమయంలోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు పనుల కారణంగా రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ రైతు రాజు, 1వ డివిజన్ అధ్యక్షుడు చిర్ర రాము, నాయకులు దేవరకొండ అనిల్, సంతోష్, ప్రదీప్, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నామ పర్యటనతో బీఆర్ఎస్‌లో జోష్

## పాల్వంచలో ఘన స్వాగతం.. శ్రేణుల్లో నూతనోత్సాహం





**కొత్తగూడెం/ఆగస్టు 19 (జర్నలిస్ వార్త):** బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పర్యటనతో ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. బుధవారం కొత్తగూడెం నియోజకవర్గంలో పర్యటించిన నామకు అశ్వారావుపేట, కొత్తగూడెం నియోజకవర్గాల నుంచి పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. నామను కలిసేందుకు వచ్చిన కార్యకర్తలతో పాల్వంచలో సందడి కనిపించింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో నామ ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. పర్యటనలో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పెళ్లికుమారుడికి ఆశీస్సులు

పాల్వంచ మండలం పాండురంగాపురానికి చెందిన కొమ్మిని రామయ్య మనవడు అర్తిమల్ల శ్రీకాంత్ వివాహం గురువారం జరగనున్న నేపథ్యంలో నామ వారి ఇంటికి వెళ్లి పెళ్లికుమారుడిని ఆశీర్వదించారు. నూతన వధూవరులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ఇటీవల మృతిచెందిన లింగం ప్రమీల కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కష్టసుఖాల్లో ప్రజలకు, పార్టీ శ్రేణులకు అండగా ఉంటానని నామ భరోసా ఇచ్చారు. కార్యక్రమాల్లో కొత్త వెంకటేశ్వర్లు, మోరంపూడి ప్రసాద్‌రావు, మంతపురి రాజ్‌గౌడ్, కొట్టె వెంకటేశ్వర్లు, సంకుబాపన అనుదీప్, పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరాంమూర్తి, దామోదర్, కార్పొరేటర్ సింధు తపస్వి, రమణమూర్తి నాయుడు, అన్వర్, తెలంగాణ సురేష్, కనగాల అనంతరాములు, ఎన్.వెంకటేశ్వర్లు, ప్రభాకర్‌రెడ్డి, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణప్రసాద్, చల్లగుండ్ల రత్నబాయి, రాజేష్, తాటికొండ రామారావు, కొత్త కృష్ణ, ఆర్.వి.చౌదరి, అఖిల్ మహర్షి, గౌతమ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాలువ పనులు పూర్తిచేసి నీరివ్వాలి

## నీటిపారుదల డీఈకి కాంగ్రెస్ నేతల వినతి





**తల్లాడ/ ఆగస్టు 19 (జర్నలిస్ వార్త):** సిరిపురం మేజర్ పరిధిలో అసంపూర్తిగా ఉన్న కాలువ పనులను వెంటనే పూర్తిచేసి సాగునీరు విడుదల చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం తల్లాడ నీటిపారుదల శాఖ డిప్యూటీ ఇంజనీర్ ఝాన్సీకి వినతిపత్రం అందజేశారు. వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి, మారెళ్ల మల్లికార్జునరావు, తాళ్ల జోసెఫ్ డీఈని కలిసి రైతుల ఇబ్బందులను వివరించారు. సిరిపురం మేజర్ కింద తల్లాడ, అన్నారుగూడెం, బిల్లుపాడు, వెంకటగిరి, గొల్లగూడెం తదితర గ్రామాల వ్యవసాయ భూములు ఉన్నాయని నాయకులు తెలిపారు. ఖరీఫ్ సాగు ప్రారంభమైనా కాలువలు పూర్తికాకపోవడంతో పంటలకు నీరందడం లేదన్నారు. ఇప్పటికే పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు యుద్ధప్రాతిపదికన కాలువ పనులు పూర్తిచేసి నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు.

సమస్యపై స్పందించిన డీఈ ఝాన్సీ.జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎనిక కృష్ణవేణి, పొట్రు స్వప్న, తాళ్ల స్వరూపరాణి, తిరుమలరావు, కాలేజీ, నారపోగు ప్రసాద్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

# జానపద కళలకు పిడమర్తి రవి ప్రోత్సాహం

## సిలుకు సిలుకు సీరాలు ప్రోమో విడుదల





**హైదరాబాద్/ఆగస్టు 19 (జర్నలిస్ట్ వార్త):** జానపద కళలు, గ్రామీణ సంస్కృతిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలంగాణ ఉద్యమకారుడు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. జానపద సొగసులతో రూపొందుతున్న సిలుకు సిలుకు సీరాలు నాకే తెస్తానంటాడు నా మొగుడే పాట ప్రోమోను బుధవారం ఆయన విడుదల చేశారు. ప్రోమోను వీక్షించిన అనంతరం పాట బృందాన్ని పిడమర్తి రవి అభినందించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు జానపద గీతాలు ప్రతిబింబంగా నిలుస్తాయని పేర్కొన్నారు. కొత్త ప్రతిభను ప్రోత్సహిస్తూ ఇలాంటి పాటలను రూపొందించడం అభినందనీయమన్నారు. సిలుకు సిలుకు సీరాలు ప్రోమో ఆకట్టుకునేలా ఉందని, పాటకు మంచి ఆదరణ లభించాలని ఆకాంక్షించారు. యూట్యూబ్‌లో పాటను వీక్షించి కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎంజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేందర్, ఉపాధ్యక్షుడు బొల్లెపాక రాజేష్, బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బోరెల్లి సురేష్, ఉప్పల్ ప్రెస్‌క్లబ్ జనరల్ సెక్రటరీ గ్యారంపల్లి శివాజీ, సింగం, జానీ, ప్రకాష్, నాని మైలారం, నిర్మాత ఆర్పీఏ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కార్డు లబ్ధిదారులకు ఉచిత వైద్య పరీక్షలు



**హసన్‌పర్తి/ ఆగస్టు 19 (జర్నలిస్ వార్త):** లేబర్ కార్డు లబ్ధిదారుల ఆరోగ్య పరిరక్షణకు తెలంగాణ రాష్ట్ర వారాల కుల సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. హసన్‌పర్తి మండలం ఎర్రగట్టుపల్లెలోని వారాల కుల సంఘం భవనంలో బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిబిరం కొనసాగింది. సంఘం అధ్యక్షుడు పాపిశెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో వరంగల్ లేబర్ కార్యాలయానికి చెందిన ల్యాబ్ టెక్నీషియన్ సుష్మిత లబ్ధిదారులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరానికి లేబర్ కార్డు లబ్ధిదారులు హాజరై వివిధ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్మికుల ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో వారాల జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి కందుకూరి సంజీవ్, రాష్ట్ర యువజన కో–కన్వీనర్ కందుకూరి సాయిచందు, గ్రామ కమిటీ కార్యదర్శులు పాపిశెట్టి అభిలాష్, గంట జలంధర్, లబ్ధిదారులు వీసం రాజిరెడ్డి, కందుకూరి రవీందర్, పాపిశెట్టి రామ్‌మనోహర్, కనపర్తి వరలక్ష్మి, పెద్దమ్మ సరిత, పెద్దమ్మ కోమల, పెద్దమ్మ సుజాత, పెద్దమ్మ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆ 7 రకాల సన్నాలకే బోనస్.

## -సెప్టెంబర్ 10లోపు ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలి.

**బయ్యారం/ఆగస్టు 19 (జర్నలిస్ట్ వార్త);**

ప్రభుత్వం సూచించిన 7 సన్నలు వరి సాగు చేసే రైతులు సెప్టెంబర్ 10 తేదీలోపు ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని బయ్యారం మండల వ్యవసాయ అధికారి కే.రాజు సూచించారు.డీలర్ వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు తమ ఆధార్ కార్డు,పట్టాదారు పాస్‌బుక్,విత్తనాల కొనుగోలు బిల్లు తీసుకుని,విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్ వద్ద పోర్టల్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.ఇతర రైతుల నుంచి పొందిన విత్తనాలను వినియోగించే రైతులు రైతు ధృవీకరణ పత్రంతో పాటు సంబంధిత వివరాలను తమ పరిధిలోని ఏఈవో సమర్పించాలని సూచించారు.నమోదు చేసిన వివరాలను సివిల్ సప్లైస్ శాఖకు అందజేయడం జరుగుతుందని, పోర్టల్‌లో నమోదు చేసుకున్న రైతులే వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించేందుకు రూ.500 బోనస్ పొందేందుకు అర్హులు అవుతారని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.కావున బయ్యారం మండలంలోని వరి సాగు చేస్తున్న రైతులందరూ నిర్ణీత గడువులోగా తమ పంట వివరాలను నమోదు చేసుకుని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని అధికారులు కోరారు.

# పెద్ద చెరువును పరిశీలించిన కొత్తపేట సర్పంచ్.



**బయ్యారం/ఆగస్టు 19.(జర్నలిస్ట్ వార్త):**

బయ్యారం మండలంలోని పెద్దచెరువును కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ కాకతీయ రాజులతో నిర్మించబడి ఎంతో ప్రాచుర్యం కలిగిన బయ్యారం పెద్ద చెరువులోకి వరద నీరు చేరుకుంటుందని,గత రెండు రోజులుగా వరంగల్ సరిహద్దు గ్రామాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా పంది పంపుల వాగు,మసి వాగులు ప్రవహించి పెద్ద చెరువులోకి వరద నీరు చేరుకుంటుందని అన్నారు.పెద్ద చెరువు గరిష్ట నీటి మట్టం 16.2 అడుగులు కాగా ప్రస్తుతం 14 అడుగులకు చేరుకుందని సర్పంచ్ తెలిపారు.వర్షాలు కురిస్తే మరో రెండు రోజుల్లో చెరువు అలుగు పారే అవకాశం ఉందని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.రైతులు బయ్యారం పెద్ద చెరువుకు అలుగు కోసం ఆశగా ఎదురుచూస్తున్నాట్లు వారు తెలిపారు.ప్రతి ఏటా జూన్ మొదటి లేదా రెండో వారంలోనే పెద్ద చెరువు అలుగు పారుతుండగా.ఈ ఏడాది ఆలస్యం అవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ప్రవీణ్ నాయక్ అన్నారు.

# ఫొటోల్లో పదిలం.. జ్ఞాపకాలు చిరకాలం!

## తల్లాడలో ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

## జెండా ఆవిష్కరించిన గుమ్మా రామకృష్ణ.. ఫొటోగ్రాఫర్లకు సన్మానం



**తల్లాడ/ ఆగస్టు 19 (జర్నలిస్ వార్త):** ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని తల్లాడ మండల ఫొటో, వీడియోగ్రాఫర్లు బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. తల్లాడలో మండల అధ్యక్షుడు గుమ్మా రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫొటోలు, వీడియోల ద్వారా మధుర జ్ఞాపకాలను జీవితాంతం పదిలంగా ఉంచుకోవచ్చన్నారు.

ఖమ్మంలోని భక్త రామ కళాక్షేత్రంలో తల్లాడ మండల కమిటీ సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ ఫొటోగ్రాఫర్లు ఎండీ ఆసిఫ్, గుమ్మా రామకృష్ణలను శాలువాలతో సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడు షేక్ హుస్సేన్, జిల్లా అధ్యక్షుడు మారగాని వెంకట్, తిరుపతిరావు, కనకారావు మండల కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫొటో, వీడియోగ్రాఫర్లు షేక్ ఆసిఫ్, గుమ్మా నరేష్, రాయల నారాయణరావు, గోపిశెట్టి నరేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫీ వెనుక అసలు కథ ఏమిటి?

## వీఐపీతో ఫొటో దిగితే పలుకుబడి వచ్చేసినట్టేనా? -ఫొటో ఒక జ్ఞాపకం మాత్రమే.. పరిచయానికి అది ప్రామాణికం కాదు!

సెల్‌ఫోన్ చేతిలోకి వచ్చిన తర్వాత ఫొటోకు ప్రాధాన్యం విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, వీఐపీలు, వీవీఐపీలతో దిగిన ఫొటోలను సోషల్ మీడియాలో పెట్టుకోవడం కొందరికి ఒక రకమైన ప్రతిష్ఠగా మారింది. ఫొటో కనిపిస్తే చాలు. పెద్దలతో మంచి పరిచయాలున్నాయి అనే భావన కలిగించే ప్రయత్నం జరుగుతోంది. ఒక ప్రశ్న మాత్రం ప్రతి ఒక్కరూ వేసుకోవాలి. ఒక ఫొటో నిజంగా ఒక వ్యక్తి పరిచయానికి, పలుకుబడికి, విశ్వసనీయతకు రుజువా?



**ఫొటో దిగడం తప్పు కాదు.దానికి అర్థాలు ఆపాదించడమే తప్పు**

ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తులతో ఫొటోలు దిగడం సహజమే. కార్యక్రమాల్లో పాల్గొన్నప్పుడు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులతో ఫొటోలు దిగే అవకాశం ఎవరికైనా ఉంటుంది. అందులో తప్పేమీ లేదు. ఆ ఫొటోను ఆధారంగా చేసుకుని తమకు ప్రత్యేక సంబంధాలు ఉన్నాయని చెప్పుకోవడం, అవసరమైనప్పుడు ఆ ఫొటోను ప్రభావం చూపించే సాధనంగా ఉపయోగించుకోవడం మాత్రం ఆందోళన కలిగించే విషయం. ఫొటోలో పక్కపక్కన నిలబడటం వేరు. జీవితంలో పక్కపక్కన నడవడం వేరు. ఒక కార్యక్రమంలో పది సెకన్లు పక్కన నిలబడి దిగిన ఫొటో. సోషల్ మీడియాలో సంవత్సరాల పరిచయంలా కనిపించేలా ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం?

మంచివాడు ఫొటోను జ్ఞాపకంగా ఉంచుకుంటాడు..
చెడ్డవాడు ఆయుధంగా మార్చుకుంటాడు!

సమాజంలో ప్రతి ఒక్కరి ఉద్దేశం ఒకేలా ఉండదు. మంచి చేసే వ్యక్తి తన పరిచయాలను ప్రజల కోసం ఉపయోగించుకోవచ్చు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు పరిచయాలను సద్వినియోగం చేసుకోవచ్చు. కొందరు వ్యక్తులు మాత్రం ప్రముఖులతో దిగిన ఫొటోలను తమ వ్యక్తిగత పలుకుబడికి ప్రచారంగా వాడుకునే ప్రయత్నం చేస్తారు. సోషల్ మీడియాలో స్టేటస్‌లు పెడుతూ, ఫొటోలను వైరల్ చేస్తూ, తమ వెనుక పెద్దల అండ ఉంది అనే సంకేతాన్ని ఇవ్వాలని చూస్తారు. ఇలాంటి ప్రచారం కొన్నిసార్లు సామాన్య ప్రజలను మాత్రమే కాదు. సంబంధిత అధికారులను కూడా ఇబ్బందుల్లోకి నెట్టే అవకాశం ఉంది.

**సెల్ఫీకి సాక్ష్యం అనే ముద్ర వేయొద్దు!**

ఒక వ్యక్తి ఎవరితో ఫొటో దిగాడో చూసి అతని మంచితనాన్ని అంచనా వేయడం ప్రమాదకరం. అదే విధంగా ఫొటోలో కనిపించిన ప్రముఖుడి వ్యక్తిత్వాన్ని కూడా ఆ ఫొటో ఆధారంగా తీర్పు ఇవ్వడం సరికాదు. ఫొటో ఒక క్షణాన్ని చూపిస్తుంది.వ్యక్తిత్వం మాత్రం సంవత్సరాల ప్రవర్తనలో కనిపిస్తుంది.

ఎవరైనా ప్రజాప్రతినిధితో ఫొటో దిగవచ్చు. అధికారితో సెల్ఫీ తీసుకోవచ్చు. వీఐపీతో కలిసి నిలబడవచ్చు. కానీ ఆ పరిచయం వల్ల చట్టం మారదు. నిబంధనలు మారవు. అక్రమానికి అనుమతి రాదు. బాధ్యత నుంచి మినహాయింపు లభించదు.

**అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా అప్రమత్తంగా ఉండాలి**

ఇక్కడ తప్పు కేవలం ఫొటోలు పెట్టే వారిదే కాదు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వీఐపీలకు కూడా బాధ్యత ఉంది. తమతో దిగిన ఫొటోలను కొందరు వ్యక్తులు ఎలా ఉపయోగించుకుంటున్నారో గమనించాలి. ప్రజా కార్యక్రమాల్లో అందరితో ఫొటోలు దిగడం ప్రజాస్వామ్య సంస్కృతిలో భాగమే. ఎవరైనా తమ ఫొటోను చూపిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని, ప్రజలను బెదిరిస్తున్నారని లేదా తమ పలుకుబడిని దుర్వినియోగం చేస్తున్నారని తెలిసినప్పుడు సంబంధిత వ్యక్తులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. పక్కన నిలబడిన ప్రతి వ్యక్తి మన మనిషి కాదు.. ఫొటోలో కనిపించిన ప్రతి పరిచయం వ్యక్తిగత సంబంధం కాదు.

**సోషల్ మీడియా యుగంలో జాగ్రత్త అవసరం**

గతంలో ఒక ఫొటో ఆల్బమ్‌లో ఉండేది. ఇప్పుడు ఒక ఫొటో క్షణాల్లో వేల మందికి చేరుతుంది. అందుకే ఫొటోకు బాధ్యత కూడా పెరిగింది.

ఒక ఫొటోను పెట్టి దానికి తప్పుడు అర్థం వచ్చేలా క్యాప్షన్ ఇవ్వడం.దాన్ని పదేపదే స్టేటస్‌లలో పెట్టడం.. ప్రముఖుల పేర్లను ఉపయోగించుకోవడం.. ఇవన్నీ చూస్తున్న ప్రజల్లో అపోహలకు దారితీయవచ్చు.

అందుకే సోషల్ మీడియా వినియోగదారులు కూడా ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి.

ఫొటో చూసి మనిషిని నమ్మకండి.. అతని పనిని చూసి నమ్మండి.

**అసలు కొలమానం ఫొటో కాదు.. పని!**

సమాజంలో నిజమైన గౌరవం ఎవరి పక్కన నిలబడ్డామన్నదానితో రాదు. ఎవరికి ఉపయోగపడ్డామన్నదానితో వస్తుంది.

పేదవాడి సమస్య పరిష్కరించిన వ్యక్తికి ఫొటో అవసరం లేదు. విద్యార్థికి సహాయం చేసిన వ్యక్తికి వీఐపీ సెల్ఫీ అవసరం లేదు. గ్రామ సమస్య కోసం అధికారుల చుట్టూ తిరిగిన వ్యక్తికి సోషల్ మీడియా ప్రచారం అవసరం లేదు.

పని మాట్లాడితే పరిచయం అవసరం లేదు.

వ్యక్తిత్వం ఉంటే ఫొటో ఆధారం అవసరం లేదు.

నిజాయితీ ఉంటే పలుకుబడి ప్రచారం అవసరం లేదు. వీఐపీలతో ఫొటోలు దిగడాన్ని ఎవరూ తప్పుపట్టాల్సిన అవసరం లేదు. ఆ ఫొటోలను చూపించి తమకు లేని సంబంధాలను ఉన్నట్లుగా ప్రచారం చేయడాన్ని మాత్రం ప్రశ్నించాల్సిందే.

మీరు ఎవరితో ఫొటో దిగారన్నది ముఖ్యం కాదు.

మీ వల్ల ఎంతమందికి మేలు జరిగిందన్నదే.

ఫొటోలో పక్కన నిలబడటం క్షణం మాత్రమే.

సమాజంలో మనం సంపాదించుకునే పేరు. మనం చేసిన పనుల మీదే ఆధారపడి ఉంటుంది.

సెల్ఫీతో సాన్నిహిత్యం రాదు..

స్టేటస్‌తో గౌరవం రాదు..

ఫొటోతో పలుకుబడి రాదు..

మంచి పనితోనే మనిషికి నిజమైన గుర్తింపు వస్తుంది!



బిర్రు కరుణాకర్
సీనియర్ జర్నలిస్ట్

# మానవాళి చరిత్రలోనే అత్యంత తీవ్రంగా ఎల్ నినో..!

## ..హెచ్చరిస్తోన్న సైంటిస్టులు..!

**ఆగస్టు 19.(జర్నలిస్ట్ వార్త):**

ట్రాపికల్ పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడుతున్న 'ఎల్ నినో' పర్యవసానాలు మానవాళి చరిత్రలోనే అత్యంత తీవ్రంగా ఉండబోతున్నాయని శాస్త్రవేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఏడాది నవంబర్-డిసెంబర్ నాటికి ఇది పీక్ స్టేజ్ కి చేరుకుని, ప్రపంచ ఉష్ణోగ్రతలను మునుపెన్నడూ లేని రికార్డు స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూమధ్యరేఖకు సమీపంలోని పసిఫిక్ సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు ఇప్పటికే సూపర్ ఎల్ నినో స్థాయికి చేరుకున్నాయని శాస్త్రవేత్తలు చెప్పున్నారు. అయితే దీనికంటే ఎక్కువగా శాస్త్రవేత్తలను భయాందోళనకు గురిచేస్తున్న అంశం ఏమిటంటే.. రాబోయే నెలల్లో సముద్ర గర్భంలో దాగి ఉన్న భారీ ఉష్ణ నిల్వలు బయటపడనుండటమే.

ప్రస్తుత అంచనాల ప్రకారం.. పసిఫిక్ సముద్ర అంతర్భాగంలో ఉన్న వేడి, గతంలో తీవ్ర విపత్తులను నా 1982-83, 1997-98 2015-16ద్ద శక్తివంతమైన ఎల్ నినో తీవ్రతలను కూడా దాటిపోయింది. సముద్రం వేడెక్కుతున్న వేగం, అంచనా వేస్తున్న తీవ్రత, సముద్రంలో దాగి ఉన్న వేడి పరిమాణం.. ఇలా పలు అంశాల్లో ఈసారి అన్ని పాత రికార్డులు తుడిచిపెట్టుకుపోతున్నాయని ప్రముఖ వాతావరణ విశ్లేషకులైన కొలిన్ మెక్కార్థీ జాతీయ మీడియాకు తెలిపారు.

**వాతావరణంలో ఊహించని మార్పులు**

మధ్య, తూర్పు పసిఫిక్ మహాసముద్రంలో అసాధారణంగా ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ వ్యవస్థలు పూర్తిగా దెబ్బతింటాయని అంచనా వేశారు. దీని ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా వర్షపాతం, కరువులు, తుఫానులు, తీవ్రమైన వేడిగాలులు (హీట్వేవ్స్) సరళి మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏడాది సెకండాఫ్లో ఎల్నినో మరింత బలపడి, నవంబర్-డిసెంబర్ నాటికి గరిష్ట స్థాయికి చేరనుంది. ఇది గనక నిజమైతే.. గతంలో సంభవించిన అతి పెద్ద ఎల్ నినోల రికార్డులన్నీ బద్దలవుతాయి.



**2027 నాటికి మరింత భయానక పరిస్థితులు**

మానవ తప్పిదాల వల్ల జరుగుతున్న వాతావరణ మార్పులతో ఈ శక్తివంతమైన ఎలినినో తోడైతే.. 2027 ప్రారంభం నాటికి భూమి సగటు ఉష్ణోగ్రతలు పారిశ్రామిక విప్లవానికి ముందు నాటి ఉష్ణోగ్రతల కంటే దాదాపు 2 డిగ్రీల సెల్సియస్ పెరిగే అవకాశం ఉంది. ఇది సంభవిస్తే, గత వందల వేల సంవత్సరాలలో భూగ్రహం చూడని విపరీతమైన వేడి వాతావరణంలోకి మనం అడుగుపెట్టినట్లేనని పరిశోధకులు చెబుతున్నారు. రాబోయే 12 నుండి 18 నెలల కాలంలో ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన వాతావరణ వైపరీత్యాలు పెరుగుతాయని హెచ్చరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో తీవ్ర కరువులు, వర్షపాతం, రుతుపవనాల గమనంలో మార్పులు, మరికొన్ని చోట్ల సముద్ర మట్టాలు పెరిగి వరదలు ముంచెత్తే ప్రమాదం ఉందని వార్నింగ్ ఇస్తున్నారు. మొత్తానికి.. రాబోయే కొన్ని నెలలు భూమి వాతావరణ వ్యవస్థకు అత్యంత తీవ్రమైన పరీక్షా కాలంగా మారనున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ప్రిన్సిపల్ రూపారెడ్డిని చంపింది విద్యార్థులే..!

## -వెలుగులోకి సంచలన నిజాలు.

**నల్గొండ ఆగస్టు 19.(జర్నలిస్ట్ వార్త):**

కొండమల్లేపల్లిలో ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య కేసులో సంచలన నిజాలు బయటకు వచ్చాయి. పదో తరగతి చదువుతున్న విద్యార్థులే ఆమెను హత్య చేశారు.జ్ఞానాన్ని అందించి, భవిష్యత్తుకు బాటలు వేస్తున్న గురువునే విద్యార్థులు.. తమ చేతులతో కడతేర్చిన దారుణ ఘటన నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో జరిగింది. ఈ ఘటన అందరినీ తీవ్రంగా కలచివేస్తోంది. నాగార్జున పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ రూపారెడ్డి (45) హత్య కేసులో పోలీసులు వెలికితీసిన నిజాలు సంచలనం సృష్టిస్తున్నాయి.

**ఆ రాత్రి ఏం జరిగింది?:**ప్రాథమిక వివరాల ప్రకారం కొండమల్లేపల్లిలోని జేబీ కాలనీలో నివాసముంటున్న రూపారెడ్డి భర్త ఆగస్టు 11వ తేదీ రాత్రి పనిమీద హైదరాబాద్‌లో ఉన్నారు. ఇంట్లో ఆమె ఒక్కరే ఉన్న సమయాన్ని ఆసరాగా చేసుకుని విద్యార్థులే ఆమెపై అత్యంత కిరాతకంగా దాడి చేశారు. పదునైన కత్తితో ఏకంగా 27 సార్లు పొడిచి ఆమెను అక్కడికక్కడే ప్రాణాలు తీశారు. అనంతరం ఇంట్లో ఉన్న దాదాపు రూ.4 లక్షల నగదును దోచుకెళ్లారు

**ఉలిక్కిపడేలా నిజాలు:**ఈ హత్య కేసును సవాలుగా తీసుకున్న పోలీసులు దాదాపు 80 మంది అనుమానితులను విచారించారు. చివరకు లభించిన సాంకేతిక ఆధారాలు, సిసిటీవీ ఫుటేజ్ ఆధారంగా కేసును ఛేదించగా వెలుగులోకి వచ్చిన నిజాలు అందరినీ దిగ్భ్రాంతికి గురిచేశాయి.

కొండమల్లేపల్లి మండలంలోని రెండు వేర్వేరు తండాలకు చెందిన ముగ్గురు మైనర్ విద్యార్థులే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తేలింది.వీరిలో ఇద్దరు మైనర్లు స్వయంగా ఆమె యాజమాన్యంలోని నాగార్జున పబ్లిక్ స్కూల్‌లోనే 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు కావడం గమనార్హం.

హత్య చేసిన తర్వాత కూడా ఈ విద్యార్థులు ఏ మాత్రం భయం, పశ్చాత్తాపం లేకుండా మరుసటి



రోజు నుంచే రోజూ బడికి వచ్చారు. పాఠశాలలో వాతావరణం ఎలా ఉందో, పోలీసులు ఏం చేస్తున్నారో గమనిస్తూ ఎవరికీ అనుమానం రాకుండా నడుచుకున్నారు. పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టి, ఇబ్రహీంపట్నం సమీపంలో ఈ ముగ్గురినీ అదుపులోకి తీసుకున్నారు.

